06.03_Thur-Tharanam 1-8.qxd 3/5/2024 7:42 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** మార్చి 06,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - బహళ పక్షం తిథి:ఏకాదశి రా12.07 వరకు వారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:పూర్వాషాఢ ఉ10.48 వరకు యోగం:వ్యతీపాత్ ఉ7.51 వరకు తదుపరి వరీయాన్ తె5.19వరకు కరణం:బవ మ12.52 వరకు తదుపరి బాలువ రా12.07 వరకు వర్జ్యం:సా6.28 - 8.01 దుర్ముహూర్తము:ఉ 11.48 - 12.34 అమృతకాలం:ఉ7.41వరకు మరల తె3.41 - 5.13 రాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 159 వైఎస్ఆర్/కడప బుధవారం 06 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 159 YSR/KADAPA Wednesday, 06 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్‌లో అభివృద్ధి:

## సీఎం జగన్

విశాఖపట్నం: మార్చి 05 (తరణం బ్యూరో)రాష్ట్రంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలోనే వ్యవసాయం రంగంలో ఏపీలో 70 శాతం వృద్ధి సాధించామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.విజన్ విశాఖ' పేరుతో వైజాగ్‌లో ఏర్పాటు చేసిన ఏపీ డెవలప్‌మెంట్ సదస్సులో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌న కోల్పోయామని దాని ప్రభావం ఏపీపై ఎంతో ఉందని అన్నారు. అయితే వైజగ్ నగరం అభివృద్ధి చెందుతోందని.. హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్‌లో అభివృద్ధి జరుగుతోందని సీఎం స్పష్టం చేశారు.ఉత్పత్తి రంగంలో దేశంలో ఏపీ మెరుగ్గా ఉ ందని.. అభివృద్ధిలో విశాఖ నగరం దూసుకెళ్తోందని తెలిపారు. రాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు ఎంతో కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయని తెలిపారు. ఏపీలో తలసరి ఆదాయం పెరిగింది. గత పదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఏపీలో నిరుద్యోగం తగ్గిందిప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్ధిదారులకు



నగదు అందజేస్తున్నామని అన్నారు. ఏపీలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని చెప్పారు. వ్యవసాయానికి ఏపీలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. సముద్రతీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో నిరుద్యోగం తగ్గిందని.. ఉపాధి అవకాశాల పెరిగాయని సీఎం జగన్ పేర్కొన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రధాని మోదీ



హైదరాబాద్: మార్చి 05 (తరణం బ్యూరో) తెలంగాణలో ప్రధాని నరేంద్రమోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. సికింద్రాబాద్‌లోని మహంకాళి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.తొలుత ఆలయం వద్దకు చేరుకున్న ప్రధానికి అర్చకులు, వేదపండితులు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మహంకాళి అమ్మవారి దర్శనం తర్వాత సంగారెడ్డి పర్యటనకు మోదీ బయల్దేరారు. బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వెళ్లారు.

# ఎన్నికల ప్రక్రియపై ఐరాసలో వ్యాఖ్యలు.. దీటుగా బదులిచ్చిన భారత్




దిల్లీ: మార్చి 05 (తరణం బ్యూరో)కొద్దివారాల్లో మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియ పై ఐరాస మానవహక్కుల విభాగం అధిపతి చేసిన వ్యాఖ్యలపై భారత్ దీటుగా బదులిచ్చింది.అది అసంబద్ధ ఆందోళన అని వ్యాఖ్యానించింది. జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 55వ సమావేశంలో మానవ హక్కుల విభాగం అధిపతి వోకర్ టర్క్ మాట్లాడుతూ.. మైనార్టీలపై వివక్ష, మానవ హక్కుల పరిరక్షకులు, పాత్రికేయులపై పరిమితులు, విమర్శకుల లక్ష్యంగా దాడి ఘటనలు పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జెనీవాలోని ఐరాస కార్యాలయంలో శాశ్వత రాయబారి అరిందమ్ బాగ్చి స్పందించారు. 'ఈ ఆందోళనలు అసంబద్ధమైనవి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. ప్రజాస్వామ్యంలో వాదనలు సహజమే. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు మా అనుభవాలనుంచి నేర్చుకోవాలని, అనుకరించాలని కోరుకుంటున్నాయి. భారత ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. గతంలో మాదిరిగానే ఈ ప్రక్రియ జరుగుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు' అని బాగ్చి వెల్లడించారు.పాక్‌కు భారత్ కౌంటర్..ఇదే వేదికపై జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ లేవనెత్తగా.. భారత్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. దాని భయానక మానవహక్కుల రికార్డును పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని మండిపడింది. 'గ్లోబల్ టెర్రరిస్ట్ ఫ్యాక్టరీ' అనే పదం ఆ దేశానికి సరిగ్గా సరిపోతుందంటూ దుయ్యబట్టింది. సదరు ప్రతినిధి బృందం తమ దేశంపై చేసే నిరాధార వ్యాఖ్యలకు స్పందించడం ద్వారా మండలి సమయాన్ని వృథా చేయదల్చుకోలేదని పేర్కొంది.

# దిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక మంత్రి




దిల్లీ: మార్చి 05 (తరణం బ్యూరో)కేజ్రీవాల్ సర్కారు దిల్లీలోని మహిళల కోసం ఓ కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' కింద రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెల రూ.వెయ్యి చొప్పున అందించనున్నట్లు ఆర్థిక మంత్రి ఆతిశీ వెల్లడించారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ సోమవారం అసెంబ్లీలో బడ్జెట్‌ను ఆతిశీ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రామరాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిందన్నారు. ఈ కొత్త పథకం కోసం ప్రత్యేకంగా రూ.2 వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. దిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందని మహిళలకే ఈ పథకం వర్తిస్తుందని ఆతిశీ స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో వార్షిక పద్దును రూ.76 వేల కోట్లుగా ప్రకటించారు. ఇప్పటివరకు పాఠశాలల్లో మాత్రమే అమలుచేస్తున్న 'బిజినెస్ బ్లాస్టర్స్' పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటీఐలకూ విస్తరిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

# వారసత్వ నేతలకు భయం పట్టుకుంది:

## ప్రధాని మోదీ

సంగారెడ్డి: మార్చి 05 (తరణం బ్యూరో)అవినీతిని బయటపెడుతున్నాననే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ తనపై విమర్శలు చేస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కుటుంబ పాలన సాగించేవారిలో అభద్రతా భావం ఎక్కువని చెప్పారు.సంగారెడ్డిలో భాజపాఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ఆయన మాట్లాడారు. విదేశాల్లో తెలుగు ప్రజలు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. "కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలు పాలించాయి. ఆ పార్టీలు ఉన్నచోట ఆయా కుటుంబాలు బాగుపడ్డాయి. దోచుకోవడానికి వారికి ఏమైనా లైసెన్స్ ఉందా?వారసత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నా. కుటుంబ పార్టీల వల్ల ప్రతిభ ఉన్నవారికీ అన్యాయం జరుగుతోంది. యువతకు అవకాశాలు దొరకడం లేదు. మీ ఆశీర్వాదాలు, నమ్మకాన్ని వృథా కానివ్వను.. ఇది మోదీ గ్యారంటీ. ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వను. వారసత్వ నేతలకు భయం పట్టుకుంది. ఆ పార్టీల నేతలు సొంత ఖజానా నింపుతున్నారు. కుటుంబ పాలకుల అవినీతి దళాన్ని వెలికితీస్తున్నా. దోచుకున్న నల్లధనం దాచుకోవడానికే విదేశాల్లో ఖాతాలు తెరిచారు. మేమంతా మోదీ కుటుంబమే అని తెలంగాణ ప్రజలు అంటున్నారు. రాష్ట్ర యువత కలలను సాకారం చేస్తా. 70 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనిని పదేళ్లలో చేసి చూపాం. కాంగ్రెస్, భారాస రెండూ ఒక్కటే. ఆ పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలందరికీ అర్థమైంది. కాళేశ్వరం పేరుతో రూ.కోట్లు దోచుకున్నారు.



తెలంగాణలో భాజపా పట్ల ఆదరణ పెరుగుతోంది. ప్రపంచానికి మనదేశం ఆశాకిరణంగా మారింది. భారత్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చాలి. ఇచ్చిన మాట ప్రకారం ఆర్టికల్ 370 రద్దు హామీ అమలు చేశాం. అయోధ్య రామమందిరం నిర్మిస్తామని చెప్పాం.. ప్రపంచం గర్వించే రీతిలో రాముడి ప్రతిష్ఠాపన జరిగింది" అని మోదీ అన్నారు.

# కోర్టులో లొంగిపోయిన జయప్రద

## షరతులతో బెయిలు



రాంపూర్: మార్చి 05 (తరణం బ్యూరో)మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద సోమవారం రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం ఆమెకు షరతులతో కూడిన బెయిలును కోర్టు మంజూరు చేసింది.2019లో భాజపా అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఆమెపై ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపూర్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. వీటి విచారణకు పలుమార్లు సమన్లు జారీచేసినా ఆమె హాజరుకాలేదు. మొత్తం ఏడుసార్లు ఆమెకు సమన్లు జారీ అయ్యాయి. చివరకు పరారీలో ఉన్న నిందితురాలిగా ప్రకటించిన ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు..ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని ఫిబ్రవరి 27వ తేదీన ఆదేశించింది. ఈ నేపథ్యంలో సోమవారం తన న్యాయవాదితో కలిసి కోర్టుకు వచ్చిన జయప్రద.. న్యాయమూర్తి ఎదుట లొంగిపోయారు. విచారణ సమయంలో ఆమె జుడీషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది. దీంతో కొంత సేపు జయప్రద బోనులో నిల్చోవాల్సి వచ్చింది.

# తెదేపాలో చేరిన ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి

ఉండవల్లి: మార్చి 05 (తరణం బ్యూరో)శృంగవరపుకోటకు చెందిన వైకాపా నేతలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు భార్య సుధారాణి సహా 150 మంది తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.వీరిలో 15 మంది సర్పంచులు, 17 మంది ఎంపీటీసీలు ఉన్నారు. విధ్వంస పాలనతో ప్రజల ఆశలకు సీఎం జగన్ గండికొట్టారని లోకేశ్ ధ్వజమెత్తారు.

ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తెస్తామని స్పష్టం చేశారు.జగన్ ఒంటెద్దు పోకడలు భరించలేక జిల్లాల్లో వైకాపా పార్టీ ఖాళీ అవుతోందని లోకేశ్ అన్నారు. ఆ పార్టీలో ఇమడలేమంటున్న నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపాతో కలిసి పనిచేయాలనుకునే వారికి తలుపులు తెరిచే ఉ ంటాయన్నారు. మరోవైపు, వచ్చే ఎన్నికల్లో ఆరునూరైనా వైకాపా దారుణ పరాజయాన్ని ఎవరూ ఆపలేరని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కుండబద్దలు కొట్టారని లోకేశ్ ట్వీట్ చేశారు. జగన్ పని ఎప్పుడో అయిపోయిందని జనం చెప్పేశారన్నారు. అందుకే మునిగిపోయే వైకాపా పడవ నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఎంపీలు,




ఎమ్మెల్యేలు దూకేస్తున్నారని చెప్పారు.

06.03_Thur-Tharanam 1-8.qxd 3/5/2024 7:42 PM Page 2



# విశాఖను ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లా మారుస్తా

## : సీఎం జగన్



(విశాఖపట్నం.మార్చి 04, తరణం ప్రతినిధి)విశాఖ నుంచే పరిపాలన సాగిస్తానని చెప్పిన సి ఎమ్ జగన్..మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.'దేశాన్ని ఆకర్షించేలా విశాఖలో సచివాలయం నిర్మిస్తాం. ఐకానిక్ కన్వెన్షన్ సెంటర్, స్టేడియం కడతాం.ఇవన్నీ దేశం మాట్లాడుకునేలా,ప్రపంచం మొత్తం చూసేలా ఉంటాయి. విశాఖకు అన్ని హంగులు

ఉన్నాయి.మెరుగులు దిద్దితే సరిపోతుంది.విశాఖను ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లా మారుస్తా.విశాఖపై నాకున్న కమిట్మెంట్ ఇది అని వెల్లడించారు.

# వీధిలైట్లు ఏర్పాటు చేయండి

సిద్ధవటం మార్చి5(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి సిద్ధవటం మండలం మాధవరం గ్రామపంచాయతీ మేడ రామకృష్ణారెడ్డి చేనేత కాలనీలో గృహ నిర్మాణాలు చేపట్టారు విద్యుత్తు లైన్లు ఉన్న వీధి దీపాలు వేయలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు పలుమార్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్యకు తెలియజేసిన విద్యుత్ దీపాలు వేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ఎంపీడీవో స్వయానా పంచాయతీ సెక్రటరీకి సమస్య పరిష్కారం చేయమని ఆదేశించిన సమస్య పరిష్కారం కాలేదని తెలియజేశారు తెలియజేశారు

# ప్రశాంతంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

## ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప మార్చి 5 (తరణం విలేకరి) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సంబంధించి మంగళవారం నిర్వహించిన ద్వితీయ సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది జిల్లా వ్యాప్తంగా 69 పరీక్షా కేంద్రాలలో 14290 మంది విద్యార్థులకు13654 హాజరయ్యారు 636 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారుజిల్లా మొత్తం మీద ఎక్కడ కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య ఇంటర్ పరీక్షల స్పెషల్ ఆఫీసర్ డి. ఈ. ఇ.ఓ జి శ్రీనివాస్ రెడ్డి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు

# ఇంటర్ పబ్లిక్ పరీక్షల స్ట్రాంగ్ రూములు పరిశీలన

## ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య



కడప మార్చి 5 (తరణంవిలేకరి) ఇంటర్ పబ్లిక్ పరీక్షల తనిఖీలో భాగంగా పులివెందుల పోలీస్ స్టేషన్ ఎగ్జామ్ పేపర్ల స్ట్రాంగ్ రూమును ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య తనిఖీ చేయడం జరిగింది క్వశ్చన్ పేపర్ల పర్యవేక్షణ చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు బోర్డు నిబంధనల ప్రకారం క్యూస్షన్ పేపర్ సెంటర్లకు తీసుకువెళ్లడం అబ్జర్వ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య, వివిధ సెంటర్ల చీఫ్ సూపరిండెంట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి చోట్ల బిసి సామాజిక సమావేశాలు

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ



రాజంపేట.మార్చి.5 (తరణం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1000 చోట్ల బీసీ సామాజిక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన అన్నమయ్య జిల్లాలో ప్రతి గ్రామంలో బిసి సామాజిక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అన్ని బిసి కులాలను కలుపుకుని కులాలతో సామాజిక సమావేశాలుతో పాటు ప్రతి హాస్టల్ , డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలలో నూతన బిసి విద్యార్థులతో ,యువజన సంఘాలతో సామాజిక సమావేశాలకు రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ పిలుపునివ్వడం జరిగిందన్నారు.నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యాక ఒబిసి సమాజం అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారనీ,వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని బీసీలకు అండగా బిజెపి మాత్రమే ఉందన్నారు.ప్రభుత్వ రంగంలో ఓ బి సి కమ్యూనిటీకి సమగ్ర ప్రాతినిధ్యం కలిపించి ఆత్మగౌరవాన్ని కేంద్ర ప్రభుత్వం కాపాడిందన్నారు.ఓబీసీలకు కేంద్రీయ విద్యాలయాలలో, సైనిక్ స్కూల్ లో, నవోదయ విద్యాలయాలలో, లా కాలేజీలలో , నీట్, ఎంబిబిఎస్, ఎండి, సీట్లలో ఒబిసి లకు 27% రిజర్వేషన్లు కలిపించి, రాబోయే కాలంలో బిసి బిడ్డలను డాక్టర్లుగా, సయింటిస్ట్ లుగా, న్యాయమూర్తులుగా, ఇంజినీర్లుగా, కంపెనీల సీఇవోలు గా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేయడం జరుగుతుందని, బిసి కుటుంబాలకు ఒక పెద్దన్నగా మోదీజీ ప్రభుత్వం నిలిచిందన్నారు.127వ రాజ్యాంగ సవరణతో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఒబిసిల జాబితాలను సిద్ధం చేసే అధికారం కలిపించారన్నారు.మరోమారు మోడీ సర్కారు నినాదంతో బిసి సమాజం నరేంద్రమోడీ కి అండగా నిలవాలనీ, ఒబిసి మోర్చా నిర్వహించే సామాజిక సమావేశాలు , హాస్టల్ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపిణిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణా అచారి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

## -ఏఐటియూసి అధ్వర్యంలో డీఈఓ కార్యాలయంవద్ద ధర్నా.



కడప, చిన్నచౌక్, మార్చి-05-(తరణం విలేఖరి)-ప్రభుత్వ పాఠశాలలలో స్వీపర్స్ (పారిశుద్ధ్య కార్మికులు) సమస్యలు పరిష్కరించాలని ఎ పి ఆయా, స్వీపర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్రసమితి పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక డీఈఓ కార్యాలయంవద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాదుల్లాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలపైబడి ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ పనులు చేయించుకుంటూ గౌరవ వేతనం 6000/- రూపాయలు మాత్రమే చెల్లిస్తూ ఆయాలుగా సంబోధిస్తున్నారని తెలిపారు. ఆయాలుగా స్కూలు తెరిచినప్పుడునుండి మూగిసేవరక స్కూల్లోఉండి అన్నిపనులు చేస్తున్నారు. కావున వారిని పారిశుద్ధ్య కార్మికులుగానైనా గుర్తించి కనీస వేతనం 21000/- వేలు ఇవ్వాలని లేనిపక్షంలో 108 జి.ఓప్రకారం 11,500/- అయినా ఇవ్వాలని కోరారు.గత 11 నెలలుగా రాగిజావ, గుడ్లు ఉడకబెట్టిన డబ్బులుసైతం చెల్లించకుండా తీవ్రమైనటువంటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రావలసిన డబ్బులు తక్షణం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.గ్రామాల్లో రాజకీయవేధింపులు ఆపాలని, అమ్మఒడి నిధులనుండి కాకుండా ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని, నెలనెల వేతనాలు అందేటట్లు చూడాలన్నారు. విద్యార్థులసంఖ్యకు అణుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలని, స్కూళ్ళ విలీనంలో ఆయాలకు ఇంకొక్కచోట పనిని కల్పించాలని,నీటిసౌకర్యం లేనిచోట నీటిసౌకర్యం కల్పించాలని, నాడు నేడు పనులనుండి అయాలకు విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఒకసారి ఆయాగా నియమించిన తరువాత ఎటువంటి పరిస్థితులలో తొలిగించరాదన్నారు. ఈ ధర్నాకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు యస్.చాంద్ బాష, నగర కార్యదర్శి మద్దిలేటి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నుండి మంజుల,భారతి,నాగలక్ష్మి గౌసియా,సాదికం,చిన్న సుబ్బమ్మ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సిపి వెంటే క్రైస్తవ విభాగం.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు అండగా ఉంటాం. అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.





మదనపల్లె మార్చి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైయస్సార్సిపి వెంటే క్రైస్తవ విభాగం ఉంటుందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ కాలనీ నందు చర్చి లో క్రైస్తవులతో సమావేశం నిర్వహించారు. పేద బలహీన వర్గాలకు ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా ఎంతగానో తోడ్పాటును అందించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల గడపగడపకు ప్రభుత్వ పథకాలను చేర్చిన ఘనత వైయస్సార్సిపిదే నన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రైస్తవులకు ఎంతో మేలు జరిగిందన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి తిరిగి అధికారం చేపట్టే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం యధావిధిగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అమ్మఒడి, వైయస్సార్ ఆసరా, ఇంటి పట్టాలు, వైయస్సార్ రైతు భరోసా, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న తోడు, వైయస్సార్ పెన్షన్, పట్టాల రిజిస్ట్రేషన్, ఆరోగ్యశ్రీ, నాడు నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల మార్పు, మెడికల్ కాలేజీలు, ఇమాములు, పూజారులకు, పాస్టర్లకు గౌరవ వేతనం వంటి పథకాల ద్వారా ప్రభుత్వం మంచి చేసిందని వివరించారు. కావున రానున్న ఎన్నికల్లో ప్రజలు వైకాపా కు అండగా నిలిచి గెలిపిస్తారని చెప్పారు. అదే విధంగా పీటర్ రాక్ చర్చి నందు జరిగిన సమావేశం లో జాన్ బాబు ను పూల మాల తో సన్మానించారు.

# రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు..

## క్షతగాత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్లడ్ డోనర్స్ సేవలు అభినందనియమం.. రాయచోటి డి ఎస్ పి మహబూబ్ భాషా స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన అర్బన్ సి.ఐ సుధకర్ రెడ్డి



అన్నమయ్య మార్చి 5 (తరణం బ్యూరో)రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు.. రక్తదానం చేయండి-ప్రాణదాతలుకండి.. అని డిఎస్పి మహబూబ్ భాష.పేర్కొన్నారు ..లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ పుట్టిన రోజును పురస్కరించుకొని రాయచోటి పట్టణం దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం కార్యక్రమన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాయచోటి డివిజన్ డిఎస్పి మహబూబ్ బాష హాజరై ,లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు లయన్ హరినాధ రెడ్డి, అర్బన్ సి. ఐ సుధాకర్ రెడ్డి తో కలిసి వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు .రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు .అదే విదంగా నిత్యం ఉద్యోగ రిత్యా బిజీగా ఉండే అర్బన్ సి.ఐ సుధాకర్ రెడ్డి తో పాటు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ హరినాధ రెడ్డి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ రాయచోటి టవున్ మాజీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ పుట్టిన రోజును పురస్కరించుకొని రక్తదానం కార్యక్రమం నిర్వహించడం చాల అభినందనియమం అన్నారు .మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు. రక్తం గ్రూపులు వేరైనా.. రంగు మాత్రం ఒక్కటే.. రక్తదానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు . మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం. సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో.. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుందన్నారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు . రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు . ఇటీవల ఆన్లైన్లో దాతల వివరాలు అందుబాటులో ఉంచుతూ కొన్ని స్వచ్చంద సంస్థలు ముందుకొచ్చినప్పటికీ.. వీటి గురించి తెలియకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.పుట్టిన రోజు ను పురస్కరించుకొని స్వచ్ఛందంగా రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ హరీష్ చంద్ర, లయన్ నారాయణ రెడ్డి, లయన్ చాన్ బాషా,రక్త దాతలు.. గురు శంకర్ రెడ్డి, అనిల్ కుమార్, మహబూబ్ పీర్, అర్షాద్, ఫక్రుద్దీన్, సుజాయిల్, నూర్ మహమ్మద్,ఉజాఫా, సమూర హుస్సేన్, అజయ్, అప్సర్, అర్షద్,మరియు దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గున్నారు..

# రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థుల ప్రాజెక్ట్

రాయచోటి మార్చి 05 తరణం ప్రతినిధి సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మస్తాన్, రోహిత్ రూపొందించిన "రైన్ ఫాల్ డిటెక్టర్ క్రాప్ ప్రొటెక్టర్" అను ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఎంటర్ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం శిక్షణ ఇచ్చామని అన్నారు. ఈ శిక్షణ విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందింప చేసిందన్నారు. శిక్షణ అనంతరం ఒక ప్రాజెక్టును జిల్లాస్థాయి ప్రాజెక్టు ప్రదర్శనలో వీరు ప్రదర్శించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా నుండి మస్తాన్, రోహిత్ లు రూపొందించిన "రైన్ ఫాల్ డిటెక్టర్ క్రాప్ ప్రొటెక్టర్" ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను, గైడ్ టీచర్ మర్ల ఓబుల్ రెడ్డిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. వీరు రూపొందించిన ప్రాజెక్టు స్థానిక వాతావరణ పరిస్థితులను అంచనా వేసి అకాల వర్షాలను గుర్తిస్తుందన్నారు. దీనివల్ల రైతులు, ఇటుకలు వేసేవారు, భవన నిర్మాణం చేపట్టేవారు అకాల వర్షాల ద్వారా




జరిగే నష్టాలనుండి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విజయ సారధి రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు రవిశంకర్, రామయ్య, ఉమాదేవి, నబీ సాహెబ్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బందోబస్తు

## ఎస్పీ సిద్ధార్థ కౌశల్



కడప మార్చి 5 (తరణం క్రైమ్ రిపోర్టర్) ఈ నెల 8 న శివరాత్రి పర్వదినం నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పెండ్లిమర్రి మండలం లోని పొలతల క్షేత్రం లో బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. బందోబస్త్ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీస్ అధికారులు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, డి.టి.సి డి.ఎస్.పి రవి కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిసి అధికార ప్రతినిధిగా పూల భాస్కర్



రాజంపేట. మార్చి. 5 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధిగా నా నియామకానికి సహకరించినటువంటి పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కి, ఎసిసి ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ కి, సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి కి, సి డబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు కి, పల్లం రాజుకి , మీడియా చైర్మెన్ తులసి రెడ్డి కి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ జంగా గౌతమ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంగళవారం నూతనంగా నియమితులైన రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి పూల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నామీద ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవి ఇవ్వడానికి సహకరించినటువంటి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం క్రియాశీలకంగా పని చేస్తానని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక సమస్యల పైన పోరాటం చేయడం జరిగిందన్నారు. రాజంపేట నియోజకవర్గం లో ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా అక్కడికి వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేయడం జరిగిందన్నారు. ఇక మీదట రాష్ట్రవ్యాప్తంగా తిరిగి పార్టీ బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. జరగబోవు 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందర్నీ కలుపుకొని పోయి, అన్ని నియోజకవర్గాల్లో తిరిగి విజయం సాధించే విధంగా తన ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నన్ను నియమించడం అర్హనీయమన్నారు. పిసిసి అధ్యక్షురాలు నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సాయి శక్తుల పార్టీ కోసం పనిచేస్తానని భరోసా ఇచ్చారు. రాజంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరంగా ఎవరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన విజయం కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని పనిచేయడం జరుగుతుందన్నారు.

# మీ బిడ్డ గా ఆశీర్వదించండి అండగా ఉంటా

## ఎనిమిదవ వార్డు ఆత్మీయ సమావేశం లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## వైసిపి నుండి టిడిపి కిలోకి 50 కుటుంబాలు చేరిక



అన్నమయ్య మార్చి 5( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని కొత్తపల్లి 8వ వార్డులో మంగళవారం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూనే రాబోవు ఎన్నికల లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ బిడ్డ గా ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే గా తెలిపి స్తే ఐదు సంవత్సరాలు పాట మీ కు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎనిమిదవ వార్డుకు చెందిన 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో మైనార్టీ యువ నాయకులు షేక్ మహమ్మద్ అలీ, మహమ్మద్ ల ఆధ్వర్యంలో చేరారు. వైసిపి కంచుకోటగా ఉన్న కొత్తపల్లి నాయకుల తెలుగుదేశం పార్టీ లోకి చేరికలతో రాయచోటి లతో రాబోవు ఎన్నికల్లో రాజకీయాల సమీకరణాలు రోజురోజుకు మారుతున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డులోని ముస్లిం మహిళలు, మైనార్టీ నాయకులు,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టి.బి.వ్యాధికి చికిత్స ఉచితం. డాక్టర్ రమేష్ బాబు




రాయచోటి మార్చి07 తరణం ప్రతినిధి టి.బి.వ్యాధికి చికిత్స ఉచితమని టి.బి.యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు అన్నారు. మండలం లోని స్థానిక హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు టీబి మాస ఉత్సవాలు భాగంగా టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు గారు,ప్రిన్సిపల్ బయన్న గారు అధ్యక్షతన విద్యార్థులకు అధ్యాప బృందమునకు అవగాహన కార్యక్రమా%శీ% నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు క్షయ వ్యాధి లక్షణాలు మరియు మందుల చికిత్స విధానం గురించి వివరించడం జరిగింది. క్షయ వ్యాధి లక్షణాలు:: రెండు వారాల నుంచి దగ్గు సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం రక్తంతో కూడిన గల్లపడందం. ఈ లక్షణాలను ఉచితంగా టీబి పరీక్షలు ట్రూ నాట్ మిషన్ ద్వారా పరీక్షలు చేయబడినని, టీబి నిర్ధారణ అయిన వారికి సుమారు 20000 మందులు ఉచితంగా అందజేయబడినని మరియు నెలకి 500 రూపాయలు పోషకాహార నిమిత్తం అందజేయబడుతూ పూర్తి కాలం ఆరు నెలల పాటు మందులు వాడినచో క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలియజేశారు అంతేకాకుండా క్షయ వ్యాధి నివారణ భాగంగా 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి బీసీజీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని షుగరు బిపి ఇతర జబ్బులు ఉన్నవారు బీసీలు వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులని తెలియజేశారు 2025 క్షయ వ్యాధి ఎలిమినేషన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి మీద అప్రమత్తంగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు అంతేకాకుండా చేయవలెను దత్తత తీసుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బయన్నగారు టీవీ యూనిట్ సిబ్బంది మురళి, నాగిరెడ్డి అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అగ్ర బాగాన మదనపల్లె లయన్స్ క్లబ్ కీర్తిప్రతిష్టలు.

## ఆదర్శం గా నిస్వార్థ సేవలు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి.

## ఉచిత నేత్ర చికిత్సలకు

## వరించినపురస్కారాలు, బిరుదులు.

మదనపల్లె మార్చి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) :అన్నమయ్య జిల్లా మదనపల్లి లయన్స్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడం లో అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కృషి అమోఘం. నిస్వార్థంగా అందిస్తున్న సేవలకు అప్పినపల్లి భాస్కరాచారికి 2022-23 ఏడాదికి లయన్స్ క్లబ్ అధ్యక్ష పదవి వరించింది. తనకు అంది వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టుకొని, సమాజంలో అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మదనపల్లి డివిజన్ పరిధిలో వేలాది మందికి ఉచిత నేత్ర చికిత్సలు చేసి వారికి చూపును ప్రసాదించిన ఘనత ఆయన సొంతం. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం తర్వాత పాడి దిగుబడి పై రైతులు ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో పాడిఆవులు జబ్బులు బారిన పడకుండా వాటికి వైద్య సేవలను అందించడాని గాను ఉచిత పశు వైద్య శిబిరలతో అండగా నిలబడ్డారు. అలాగె రైతులకు అవగాహన కల్పించి లయన్స్ క్లబ్ ద్వారా పశువైద్య శిబిరాలు నిర్వహించి వేలాదిగా పశు వులకు కావలసిన మందులను సరఫరా ఉచితంగా అందించి పాడి రైతుల అభివృద్ధి కి అండగా నిలిచారు. అటు కంటి వైద్య శిబిరాలు, ఇటు పశువైద్య శిబిరాలే కాకుండా సామజిక సేవా కార్యక్రమాల నిర్వహించడంలో మదనపల్లి లయన్స్ క్లబ్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అగ్రస్థానంలో నిలిపారు. దీంతో ఆయన ఉత్తమ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపిక కావడమే కాకుండా లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి 17 అవార్డులను సొంతం చేసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనం. ఆయన సమర్థతను గుర్తించి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు 2023-24లో రెండోసారి మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా నియమించడంతో ఆయన చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా ఏబీసీ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం లో అయన కు ఆయనే సాటిగా నిలచారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభం లో పెద విద్యార్థులకు నోటు పుస్తకాలు,విద్యా సామాగ్రి, పరీక్ష సామాగ్రిని అందజేస్తున్నారు. వేసవి సెలవుల్లో క్రీడల్లో ప్రోత్సహించడం కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నగదు బహుమతులు జ్ఞాపికలు అందిస్తూ రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. తన పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమాలలో చేసుకోవడం, అదే రోజు పలు ఆశ్రమాలలోని వృద్ధులకు




చిన్నారులకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలకు పూల మొక్కలు, చెట్లు అందజేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి చెన్నై హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయగా, అఖిల భారతీయ విశ్వకర్మ సంఘం బ్రహ్మశ్రీ బిరుదును ప్రధానం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పన్నపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ సమాజ సేవతోనే నిజమైన ఆత్మసంతృప్తి లభిస్తుందని, చిన్నతనం నుండే సమాజ సేవ పట్ల ఆసక్తి ని పెంచుకొని అ మార్గం లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సమాజ శ్రేయస్సుకు తన సంపాదన లో కొంత భాగం వినియోగిస్తున్నానని, భవిష్యత్తులోను ఇదే స్ఫూర్తి తో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. భగవంతుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయడమే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. సమాజసేవలో తనకు సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిట్నెస్ కోసం ఆటలు

## - జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి



కడప మార్చ్ 5(తరణం బ్యూరో) ప్రతి యువత ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకొని ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యంగా , ఫిట్ గా ఉంటారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ యువత కు పిలుపునిచ్చారు. కడప స్థానిక బాలాజీ నగర్ లోని యూత్ హాస్టల్స్ నందు నెహ్రూ యువ కేంద్ర , జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో తగ్ ఆఫ్ వార్ అనె క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువ అధికారి మణికంఠ టాస్ వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు , ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని పెంచుకుంటే మనకి ధైర్య సాహసాలు పెరుగుతాయని అన్అనారు . ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అభ్యాసించాలని ఆ క్రీడలో తమ వంతు కృషి చేస్తే విజయంతో పాటు శరీరం దృఢంగా మారుతుందని తెలిపారు. ఈ పోటీలో శ్రీహరి డిగ్రీ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు మొదటి స్థానాన్ని గెలుచుకోగా గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ నుంచి వచ్చిన విద్యార్థులు రెండవ స్థానాన్ని గెలుచుకున్నారు, విజేతలకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మణికంఠ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై.కే వాలంటీర్స్ బాలాజీ,కల్యాణి,దేనేష్, సాయిస్వర్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, జే.బీ.వీ.ఎస్. సంస్థ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశం

### ముమ్మరంగా కొనసాగుతున్న యాంటీ-రయట్ డ్రిల్ శిక్షణ నూతనోత్సాహంతో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్న పోలీస్ సిబ్బంది ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదుర్కొనే ధీమా జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్





కడప మార్చి 5 (తరణం క్రైమ్ రిపోర్టర్) రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఇటీవల ప్రారంభమైన యాంటీ-రయట్ డ్రిల్ శిక్షణ ముమ్మరంగా కొనసాగుతోంది. పదకొండవ రోజు మంగళవారం సివిల్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది నూతనోత్సాహంతో శిక్షణలో పాల్గొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు శిక్షణను పరిశీలించి సిబ్బంది స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది స్పందిస్తూ జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆలోచనా విధానానికి తగ్గట్లుగా తాము మరింత మెరుగైన విధులు నిర్వర్తించేందుకు కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఎంతో ఉపయోగకరంగా ఉందని, తమలో ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదుర్కోగలమనే ధీమాను పెంపొందించిందని జిల్లా ఎస్.పి కృతజ్ఞతలు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించే, విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచి వేసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఘ విద్రోహక శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా తాము సమర్ధవంతంగా విధులు నిర్వర్తించేలా కీలకంగా పనిచేస్తుందన్నారు. ఇలాంటి కోర్సు వల్ల తామంతా సమష్టిగా ఉన్నామన్న ధైర్యాన్నిస్తుందని వారు పేర్కొన్నారు. మంగళవారం శిక్షణలో భాగంగా గ్యాస్ గన్ తో గ్యాస్ షెల్ వినియోగంచే విధానం, వజ్ర వాహన వినియోగం, లాఠీ డ్రిల్ తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు, ఏ.ఆర్, సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద అన్న సంతర్పణ



ఒంటిమిట్ట మార్చి 05 తరణం విలేఖరి మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట పై వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు కల్లా వెంకటసుబ్బమ్మ, యల్లయ్యల జ్ఞాపకార్థంగా మంగళవారం వారి కుమారుడు కల్లా శివరామ్ (న్యాయవాది) సతీమణి పద్మావతిల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు, పాదచారులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో శివరామ్ అల్లుడు విజయ్, అన్నదాన నిర్వాహకుడు వెంకటేశ్వర్లు,రిట్కైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కల్లా యల్లయ్య,మోదుగుల నరసింహులు, సుబ్బారెడ్డి మునగపాటి వెంకటరమణ,కల్లా రమణ,శివాలయ వ్యవస్థాపకుడు ఉమామహేశ్వరయ్య,పత్తి శ్రీనివాసులు భక్తులు పాల్గొన్నారు

# తహాసిల్దార్ ఆదేశాలు భేఖాతార్..

### రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం. న్యాయం చేయాలని బాధితుడు విన్నపం.



మదనపల్లె మార్చి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తహసిల్దార్ ఆదేశాలను భేఖాతరు చేస్తూ తమకు కేటాయించిన ప్లాట్ నందు మరొకరు ఇంటిని నిర్మించారని బాధితుడు ఎం.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో 15 వార్డు పరిధిలోని సర్వేనెంబర్ 528 మరియు 542లో హౌసింగ్ అండ్ మున్సిపాలిటీ తరపున 14 నెంబరు ప్లాటును అప్పటి ఎమ్మెల్యే షాజహాన్ బాషా లెటర్ ద్వారా ఎస్.షాకీర్ అలీ భార్య ఎస్.షాకీరా పేరిట మంజూరు చేశారు. 2013లో ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యంలో హౌసింగ్ బిల్లులు మంజూరు కాకపోవడంతో అక్టోబర్ 13, 2022 షాకీర్ అలీ ఆ సైట్ ను తనకు ఇష్టపూర్వకంగా విక్రయించారన్నారు. అయితే జనవరి 24, 2024వ తేదీన రామారావు కాలనీ చెందిన నాగరాజు మరియు కొంతమంది వ్యక్తులు వచ్చి ఆ సైట్ తమదని గొడవకు దిగారు. ఇరువర్గాల వారు పోలీస్ స్టేషనుకి వెళ్లి ఫిర్యాదు చేశామన్నారు. మళ్లీ 27వ తేదీ ఆ సైట్లో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించారు. దీంతో 29వ తేదీన స్పందన కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీవోకు విక్రయించిన వ్యక్తి, తాను ఫిర్యాదు చేశామన్నారు. మధ్యలో కొంతమంది పెద్దమనుషులు తహసిల్దార్ కార్యాలయంలో సరిచూసుకొని ఎవరికి ఉంటే వారు కట్టుకోవాలని సూచించారన్నారు. ఫిబ్రవరి 1, 2024వ తేదీన బీకేపల్లి వీఆర్వో పరిశీలించి ఆ సైట్ తనకే వర్తిస్తుందని, ఇళ్లు కట్టుకోవాలని సూచించారన్నారు. ఫిబ్రవరి 7, 2024న మరోసారి తహసీల్దార్ వద్దకి వెళ్లగా ప్రస్తుతం ఎన్నికల హడావుడి ఉన్నందున ఎన్నికలు అయ్యేంతవరకు ఆ సైట్ వద్దకు ఎవరూ వెళ్ళవద్దని ఆదేశించారన్నారు. అయితే మార్చి 03, 2024వ తేదీ రాత్రి ఇటుకలు వేసి రేకులు వేశారన్నారు. ఇప్పటికే దీనిపై సబ్ కలెక్టర్, తహసిల్దార్, డీఎస్పీ, సిఐలకు ఫిర్యాదు చేశామన్నారు. కావున తన స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరికీ హెల్మెట్, లైసెన్స్ తపనిసరి



లక్కిరెడ్డిపల్లి మార్చి 5 తరణం విలేఖరిమండల కేంద్రము లో వైయస్సార్ సర్కిల్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగ ప్రసాద్ అధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన దారులు వాహన రికార్డ్, లైసెన్స్ తప్పనిసరి అని అన్నారు. ఆటో డ్రైవర్లు సిట్టింగ్ కెపాసిటీ వున్నంత వరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. అలాగే ట్రూ విల్లర్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తపనిసరిగా ఉపయోగించాలి అన్నారు. తల్లితండ్రులు కూడా మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. అలాగే పార్కింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ఈ నియమాలు పాటించని యెడల కటిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విష్ణువర్దన్ ,హెడ్ కానిస్టేబుల్ గోపీనాథ్, కానిస్టేబుల్ ఫాయాజ్, సురేంద్ర, శివ, మరియు వాహన దారులు ,ప్రజలు పాల్గొన్నారు.

# బోధనలో నూతనత్వం కోసం సాంకేతికతను జోడించాలి.

### - డిజిటల్ విద్యతో అభ్యసనం సులభం,
### - జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి వెల్లడి.





రాయచోటి మార్చి 07 తరణం ప్రతినిధి బోధనలో నూతనత్వం కోసం సాంకేతికతను జోడించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన గౌరవ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారి వెబెక్స్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్యా విధానం వలన బోధనతోపాటు అభ్యసనం కూడా సులభం అవుతుందన్నారు. అందుకోసం ప్రభుత్వం అందించిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు ట్యాబ్ లను వినియోగించే సమయం ఎక్కువగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి,ఎం ఈ ఓ రమాదేవి, సమగ్ర శిక్ష ఏఎస్ఓ సుధాకర్, డిజిటల్ వింగ్ జిల్లా నోడల్ అధికారి అశోక్ రెడ్డి, పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా శ్రీ శైలానికి పాదయాత్ర



కమలాపురం, మార్చి 3(తరణం విలేకరి)కమలాపురం పట్టణానికి చెందిన నూకా రెడ్డి సుధాకర్ రెడ్డి రానున్న మహా శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని స్థానిక పాతాళ సోమేశ్వరస్వామి కి పూజలు చేసి మాహా పుణ్యక్షేత్రం శ్రీ శైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్ళాడు పరమశివునిమీద నమ్మకంతో.సుమారు 250 కి.మీ దూరం 8వ తేదీ కి గమ్యస్థానం చేరుకొనే విధంగా కేవలం 3 రోజుల్లో చేరుకోవాలని వేగంగా వడి వడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగడం స్థానికులు అతని భక్తికి హర్షం వ్యక్తం చేశారు. అతను శ్రీశైలం చేరుకొని శివుని దర్శనం చేసుకోవాలని భక్తులు ఆ దేవుని కోరారు.

# నీటి కొరత నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి






ఒంటిమిట్ట మార్చి 05 తరణం విలేఖరి ఒంటిమిట్ట: వేసవికాలం ప్రారంభం అయినందున సూర్యుడి ప్రతాపం నుండి ప్రజలను కాపాడేందుకు ప్రణాళికలను మండల అధికారులు సిద్ధం చేసుకోవాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట లో గల మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు సభలో స్వర్గీయ వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్ రెడ్డి మృతి పట్ల రెండు నిమిషాల పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం పాటించి, ఆయనను తలుచుకుంటూ కొన్ని మంచి మాటలను చెప్పుకొచ్చారు.నీతి నిజాయితీకి మారుపేరు మరియు మన వైఎస్ఆర్సిపి పార్టీకి ఎంతో విధేయుడుగా కష్టపడిన వ్యక్తి స్వర్గీయ వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్ రెడ్డి ఈరోజు మన మధ్యలో లేకుండా పోవడం మన దురదృష్టకరమని ఆయన అన్నారు. అనంతరం సభ ప్రారంభం కావడంతో మండలంలోని పలు శాఖల సమస్యలను, వాటి పరిష్కారాల గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఇందులో ముఖ్యంగా పెన్న పేరూరు లోని ఏడో విడత భూ పంపిణీ, అలాగే పెన్నా నదిలో ఉన్న సి పి డబ్ల్యూ సి నీటి సరఫరా సమస్య గురించి, చింతరాజు పల్లి, చిన్న కొత్తపల్లి, నడవకాటి పల్లిలో గత కొద్ది రోజుల కిందట నుంచి ఉన్న తాగునీరు సమస్యల పరిష్కారాని గురించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తో చర్చించారు అనంతరం ఒంటిమిట్ట మండలం లో కొత్తగా మంజూరైన ఇంటి స్థలం పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షురాలు, ఉప మండల అధ్యక్షురాలు, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచ్లు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం



సిద్ధవటం మార్చి 05(తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట లో వెలసిన శ్రీశ్రీశ్రీ భవాని శంకర స్వామి దేవాలయము నుందు శ్రీశ్రీశ్రీ జగద్గురు వెంకట రాజయ్య పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఆరాధన ఉత్సవంలో భాగంగా విచ్చేయు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమంను రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు సిద్ధవటం మండల వైసీపీ ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసినట్లు వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆమె ఆకాంక్షించారు

06.03_Thur-Tharanam 1-8.qxd 3/5/2024 7:42 PM Page 5



# పెన్నార్ కార్మికులతో కాట సమావేశంలో, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మెరుగైన వేతన ఒప్పందం చేయిస్తా.. కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చేరు, మార్చి 05 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలోని బండ్లగూడ గ్రామంలోని పెన్నార్ పరిశ్రమలో 2024 మార్చి 06 న జరగబోయే యూనియన్ ఎన్నికల సందర్భంగా పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో పెన్నార్ పరిశ్రమ కార్మికులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యూనియన్ ఎన్నికల్లో ఐఎన్ టియుసి, సీఐటియు కూటమికి కార్మిక సోదరులు మద్దతు ఇచ్చి వారి అమూల్యమైన ఓటును చుక్క గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గెలిచిన ఆనంతరం కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మెరుగైన వేతన ఒప్పందం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్మిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ ఆటోలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాటను తొలగించాలి



శేరిలింగంపల్లి, మార్చి 05 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెత్త ఆటోలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాటనే వినిపిస్తున్నారు. ఈ పాట బొంతు రాంమోహన్ హైదరాబాద్ మేయర్ పదవి పోయి మూడు సంవత్సరాలు, కేటీఆర్ మంత్రి పదవి పోయి మూడు నెలలు అయినది, జిహెచ్ఎంసి చెత్త సేకరణ ఆటో లలో ఇంకా పాత పాటనే వస్తుంది జిహెచ్ఎంసి అధికారులరా ఇప్పటి కైనా మారండీ. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నాం అన్న సంగతి గుర్తుంచుకొని పాటను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కొరుచున్నారు.

# అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు సన్మానం



ఖానాపూర్ మార్చ్ 5(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొనగాఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అధ్యక్షతన అదనపు కలెక్టర్ నుశాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్ నాయకులు జన్నారపు విజయలక్ష్మి శంకర్ నాయిని స్రవంతి సంతోష్, పరిమిలత సురేష్ ఆఫ్రీనా బేగం అమానుల్లా ఖాన్ కిషోర్ నాయక్ కుర్మా శ్రీనివాస్ , ఫౌజియా షబ్బీర్ పాషా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి పండగ సందర్భంగా గోదావరి నది పరిశీలన

## చైర్మెన్ సత్యం, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



ఖానాపూర్ మార్చ్ 5(తరణం బ్యూరో) రానున్న శివరాత్రి పండుగను పురస్కరించుకొని పట్టణంలో గల గోదావరి నదిని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురాసత్యం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు వేలాది మంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరించే క్రమంలో నీటి కొరత నివారణకు ఒక రోజు ముందు ఎస్ఆర్ఎస్పి ద్వారా గోదావరి లో నీరు వదలాలని కోరారు భక్తులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక శెడ్లనువేసి ముఖ్యంగా స్త్రీలకు బట్టలు మార్చుకునే సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావాలి సంతోష్ తో పాటు మున్సిపల్ కమిషనర్మనోహార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ మార్చ్ 5(తరణం బ్యూరో) తరుణ్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారుల నుఆదేశించారు నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామపంచాయతీ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో నిర్దేశిత సమయంలోగా ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ బృందం దరఖాస్తుదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీని పరిశీలించి, వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించారు. పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏకాభిప్రాయంతో బడ్జెట్ ఆమోదం

## 4కోట్ల 80లక్షలతో అభివృద్ధి చేస్తాం మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం



ఖానాపూర్ మార్చ్ 5(తరణం బ్యూరో) ఏకాభిప్రాయంతో బడ్జెట్ సమావేశం మంగళవారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరయ్యారుఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అధ్యక్షతన.జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు గత చైర్మన్ వైస్ చైర్మన్ ల సమావేశాలకు భిన్నంగా ప్రశాంతమైన వాతావరణంలో పాత్రికేయుల సమక్షంలోనే సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు పట్టణంలో గల రోడ్డు విస్తరణతో పాటు మధ్యంతరంగా ఆగిపోయిన మార్కెట్ సముదాయం ఇతర పనులను పూర్తి చేయడానికి జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బొజ్జు సహకారంతో తప్పకుండా పూర్తి చేస్తామన్నారు అభివృద్ధి చేసి చూపిస్తామని,ఖచ్చితంగా మున్సిపల్ పాలన లో మార్పు ను చూపిస్తామని అన్నారు మున్సిపాలిటీకి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని పార్లమెంట్ ఎన్నికల కోడ్ లోపల టెండర్లు నిర్వహించి పనులకు శ్రీకారం చుడదామని చైర్మన్ సత్యమన్నారు 9 మంది కౌన్సిలర్లు సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకు సాగుతామని ఎలాంటి సమస్యలు ఉన్న కులమతాలకు అతీతంగా అభివృద్ధికి ముందుంటామని తెలిపారు తెలిపారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్ నాయకులు జన్నారపు విజయలక్ష్మి శంకర్ నాయిని స్రవంతి సంతోష్ పరిమిలత సురేష్ ఆఫ్రీనా బేగం అమానుల్లా ఖాన్ కిషోర్ నాయక్ కుర్మా శ్రీనివాస్ ఫౌజియా షబ్బీర్ పాషా మున్సిపల్ కమిషనర్ మనోహర్గౌడ్ మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో బడ్జెట్ అంచనాల జమాకర్చుల ఆమోదం తెలిపారు ఇందులో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నారుల రక్షణకు ఎస్.సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మార్చి 05 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని దేశ భవిష్యత్తు మన చిన్నారుల చేతులలోనే ఉందని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు మనమే పిల్లలకు నేర్పాలని, మోటర్ బైక్, సైకిల్ నడిపేటపుడు పెద్దవాళ్లు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను కోరారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్లలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులకు వారి రక్షణకు ఎస్ సేవ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్లను పంపిణీ చేసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో ఏటా 2లక్షల మంది చిన్నారులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని, కొంత మేర ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు బాధ్యతగా ఎస్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల హెల్మెట్లను పంపిణీ చేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సేవ ఫౌండేషన్ నిర్వాహకులు బేగ్, రియన్, మోసిన, ప్రధానోపాధ్యాయులు మహీందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా కలెక్టర్ ఆశిష్



నిర్మల్ మార్చ్ 5(తరణం బ్యూరో)వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల నైపుణ్య, సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ విద్యార్థి ప్రశ్నించడం, నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలోని 300 మంది విద్యార్థులు వైజ్ఞానిక ఆవిష్కరణలు ప్రదర్శించడం సంతోషకరమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు మరింత చురుగ్గా పాల్గొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్ లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అంతకుముందు నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీ.ఈ.ఓ రవీందర్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి పీ.వై. రమేష్, డిటిడిఓ అంబాజీ, ప్రజా ప్రతినిధులు, ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

# ముత్యాల పోచమ్మకు వెండి త్రిశూలం బహుకరణ



ఖానాపూర్ మార్చ్ 5(తరణం బ్యూరో) కోరిన కోరికలు తీర్చే పొలిమేర దేవత ఖానాపూర్ పట్టణం లోని ముత్యాల పోచమ్మకు త్రిశూలాన్ని బహుకరించారు సిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ చింతపండు రవీందర్ సంధ్యా దంపతులతో పాటు పట్టణానికి చెందిన స్వర్ణకారులు వెంకటేష్ సంధ్య దంపతులు 90వేల వెండితో తయారుచేసిన త్రిశూలాన్ని ఆలయ అర్చకులు నిమ్మగడ్డ శరత్ చంద్ర శర్మకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు అంకంరాజేందర్ వీడీసీ అధ్యక్షులు బిసి రాజన్న ఆలయ అధ్యక్షులు నాగేందర్ రావు నాగరాజు మురళి శంకర్ రవి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ సమస్యలు తీర్చండి చైర్మన్ కు వినతి పత్రం



ఖానాపూర్ మార్చ్ 5(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పలు సమస్యలతో కూరుకుపోయి ఉన్నామని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం కు వినతి పత్రం సమర్పించారు త్రాగునీరు పైపుల లీకేజీ డ్రైనేజీ లీకేజీ బోర్ బావుల్లో నీరు సరిపోక మూడంతస్తులకు అందడం లేదని రానున్న వేసవిలో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉన్నాయని అన్నారు సెల్ టవర్ లేక ఈ కాలనీ ప్రాంతంలో ఫోన్లు పనిచేయడం లేదని దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే సమాచారాన్ని అందించలేకపోతున్నామన్నారు పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో అటవి ప్రాంతం లోగల ఈ కాలనీ పై ప్రత్యేక శ్రద్ధ వహించి త్రాగునీరు సెల్ అవర్ బోరుబావుల మరమ్మత్తు వెంటనే చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ సత్యం కమిషనర్ మనోహార్ గౌడ్ ను కోరారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సల్ల జలంధర్ గౌడ్ మొయినుద్దీన్ శివకుమార్ దిలీప్ ముఖేం సలాం చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

06.03_Thur-Tharanam 1-8.qxd 3/5/2024 7:42 PM Page 6



# ఒక కిలో మీటరు మేర సున్నం చెరువును కబ్జా చేసిన భూభాకసురుడు

### చెరువు కబ్జాను చోద్యం చూస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే..ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మార్చి 05 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సున్నం చెరువు కబ్జాకు గురి అవుతున్న విషయం తెలుసుకోని ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..సున్నం చెరువు పరిధిలోని ఏఫ్టిఎల్, బఫర్ జోన్ లో సర్వే నెంబర్ 16 లో మట్టి తో పూడ్చి అక్రమంగా ప్రహరి గోడలు నిర్మించి, అక్రమ కట్టడాలు చేస్తున్న భూ కబ్జాదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తక్షణమే తీసుకోవాలని, చెరువును పరిరక్షించాలని మనవి. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో చెరువు కబ్జాకు గురి అవుతుంది అని, సీఎం రేవంత్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యునిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చెరువును సందర్శించి, చెరువు కబ్జాల నుండి కాపాడాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని, భూకబ్జాదారులు పెట్రేగిపోతున్నారు అని, భూ కబ్జాదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిదిలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీ లకు కంప్లైంట్ ఇచ్చాము, భూకబ్జాదారులు తప్పుడు పత్రాలతో కబ్జాలకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు చెరువులకు ఫెన్సింగ్ లు వేసి కాపాడినం అని, జైహింద్ రెడ్డి అనే వ్యక్తి తప్పుడు పత్రాలతో చెరువును కబ్జా చేసింది,చెరువును గతంలో





మట్టి తో పూడ్చినప్పుడు అప్పటి తశీల్దార్ అధికారులు అందరూ కలిసి పూడ్చిన మట్టిని జేసిబి ల సహాయంతో తీసివేసి చెరువును పరిరక్షించామని, ఎన్నికల సమయంలో ఇదే అదునుగా భావించి కబ్జాదారుల ప్రహరి గోడలు, చెట్లు పెంచడం, నిర్మాణం పనులు చెప్పటి చెరువును కబ్జా చేయడం జరిగినది అని, అప్పట్లో రోడ్డు వేయడానికి ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వలేదు, ఇపుడు ఏకంగా చేరువునే పూడ్చివేయడానికి అనుమతి ఎలా ఇచ్చారు అని అధికారులను అడుగు చున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నరేందర్, ఏఈ లక్ష్మీ నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజ్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహదేవ్, సాయి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల శ్రేయస్సుకోరే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

### - సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 14 మందికి రూ.27లక్షల 65 వేలు పంపిణీ.

### -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష

కడప- మార్చి,05(తరణం బ్యూరో )అనునిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు.మంగళవారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 14 మంది లబ్దిదారులకు రూ.27లక్షల 65 వేలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆరోగ్యశ్రీని తన తండ్రిగారైన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి లక్షలాది మందికి ప్రాణదాతగా మారి దేశానికే ఆయన ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు అయిన తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు , దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఆదర్శంగా తీసుకొని దేశంలోని వివిధ రాష్ట్రాలలో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రవేశపెట్టి దేశ వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని మెరుగులు దిద్దుతూ, రూ.1000లు దాటే అన్ని రోగాలను ఆరోగ్యశ్రీ పథకంలోకి తీసుకొని తీసుకువచ్చారని అన్నారు. 2350 వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకంలో ఉంటే మరో 1000 రకాల వ్యాధులను కలిపి, నవంబర్ 1 వ తేదీ నుండి సుమారుగా 3000 పైచిలుకు వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా.. ఆపరేషన్ చేయించుకున్న రోగి.. తాను కొలుకున్నంత వరకు రెస్టులో ఉన్న సమయంలో.. డాక్టరు సలహా మేరకు చికిత్సను బట్టి ప్రతి నెలా.. ఆరోగ్యశ్రీ ఆసరా సాయాన్ని అందించడం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అమలవ్వడం గొప్ప విషయం అని అన్నారు. ప్రతి ఆసుపత్రికి కూడా గడిచిన నెలలో ఆరోగ్య శ్రీ పథకం కింద ఎన్ని చికిత్సలు, ఆపరేషన్లు చేశారో షరా మామూలుగానే ఆస్పత్రులకు గ్రీన్ ఛానల్ పెట్టి మొదటి ప్రాధాన్యతగా బిల్లులు



చెల్లించడం జరుగుతోందని, ఆరోగ్యశ్రీ పథకంలో మెరుగైన వైద్యం అందిస్తూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కానీ వైద్య చికిత్సలకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతోందని అన్నారు. ఈ దినం 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.27 లక్షల 65 వేలు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు . 12 సంవత్సరాల బాలిక చాలా పేదరాలని వారి ఊహలకు కూడా అందని పరిస్థితి అని ఆ అమ్మాయి కి లివర్ ట్రాన్స్ఫోర్ట్ రేషన్ ఆపరేషన్ కు సంబంధించి రూ.28 లక్షల ఖర్చు అవుతుందని, పూర్తిగా చికిత్సకు సీఎం రిలీఫ ఫండ్ క్రింద ఆర్థిక సహాయమందించి, ఆసుపత్రిలో మంచి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని అలాగే అమ్మాయి పరిస్థితి వైద్యంతో ఎంతో మెరుగుపడిందని ఆసుపత్రి యాజమాన్యాలు తమకు సమాచారం తెలుపడం జరిగిందని చెప్పారు. ఆ అమ్మాయి తల్లిదండ్రులకు చెప్పలేనంత సంతోషం పడ్డారని, సంతోషానికి హద్దులు లేవని అన్నారు. గతంలో క్యాన్సర్ వ్యాధి చికిత్స కు రూ. 2 లక్షలకు పరిమితి ఉండేదని ప్రస్తుతం హద్దు లేకుండా ఉచితంగా చికిత్స పూర్తి అయ్యేంతవరకు ఉందని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులన్నీ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ఆధునికరణ చేయడం జరిగిందని, డాక్టర్ల కొరత లేకుండా డాక్టర్లను నియమించడం జరిగిందని చెప్పారు. కడప నగరానికి చెందిన 14 మంది లబ్ధిదారులు కె. పద్మావతి, బిట్నీం అతిక్ అలీ ఖాన్, రేష్మ పర్వీన్, వెంకటేశ్వర రెడ్డి, నూర్జహాన్, కరిముల్లా, ఉమేయిర్ సాహెబ్, కొండయ్య, రవి కుమార్, దివ్య తేజ, సుమలత, ఆనంద్ బాబు, మహమ్మద్ హుస్సేన్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.27 లక్షల 65 వేలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితోపాటు కార్పొరేటర్లు అక్బర్ అలీ, అజ్మతుళ్ళ ఖాన్, అరీఫుల్ల, రామచంద్రయ్య, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మీడియా పాత్ర అత్యంత కీలకమైనది

### -ఎన్నికల నియమావళి పై జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమం

### -నగర కమిషనర్ ప్రవీణ్ చంద్,





కడప, మార్చి 05(తరణం బ్యూరో)రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాలని నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో త్వరలో జరగనున్న సాధారణ, ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల్లో మీడియా పోషించాల్సిన పాత్ర పై ఎంసిఎంసి మెంబర్ గుర్రప్ప పవర్ పాయింట్ ప్రజెంటషన్ ద్వారా పాత్రికేయులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ ముఖ్య అతిధి గా హాజరు కాగా ఆయన తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి మరియు ఎంసింసి మెంబర్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ .. రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను చైతన్యపరచడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎన్నికల అబ్జర్వర్స్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ లాగానే మీడియా కూడా ఎన్నికల్లో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటించేలా మీడియా ఆక్టివ్ రోల్ పోషించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలు పారదర్శకంగా స్వేచ్ఛాయిత వాతావరణంలో ఓటు వేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించాలన్నారు. ఏదైనా వార్తను ప్రచురించే ముందు ఫ్యాక్ట్ చెక్ సరిచూసుకొని ప్రచురించాలని పాత్రికేయులను కోరారు. ఫేక్ న్యూస్ లను స్ప్రెడ్ కాకుండా మీడియా ముఖ్య భూమిక పోషించాలన్నారు ఎన్నికలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఐ అండ్ పి ఆర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం ప్రచారం చేస్తున్న స్వీప్ ఆక్టివిటీస్ ను ప్రజలకు చేరవేయడంలో,చైతన్య పరచడంలో జర్నలిస్టులు సహకరించాలని కోరారు.వార్తా కథనాలు ప్రచురించే ముందు వాస్తవాన్ని తెలుసుకొని ప్రచురించాలని తెలిపారు.రాజకీయ ప్రకటనలు సోషల్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్లు, వాయిస్ మెసేజ్ లు, సినిమా హాల్లో ప్రకటనలు, ఈ పేపర్లు ,రేడియో లలో ముందుగా ఎంసి ఎంసి ద్వారా సర్టిఫై అయిన తర్వాతనే ప్రచురించాలన్నారు.%వీజవీజ%లు క్రింది మూడు ప్రధాన విధులను కలిగి ఉన్నాయన్నారు.1. సోషల్ మీడియాతో సహ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనల ముందస్తు ధృవీకరణ.2. చెల్లింపు వార్తల కేసులపై పర్యవేక్షణ మరియు చర్యలు. 3. ఎన్నికల సమయంలో మీడియా ఉల్లంఘన కేసులను పర్యవేక్షిస్తుందన్నారు.అలాగే ఇతర దేశాలపై విమర్శలుబీ మతాలు లేదా సంఘాలపై దాడిబీఅసభ్యకరమైన లేదా పరువు నష్టం కలిగించే ఏదైనాబీ హింసను ప్రేరేపించడంబీకోర్టు ధిక్కారానికి సంబంధించిన ఏదైనాబీ ప్రెసిడెంట్ మరియు న్యాయవ్యవస్థ యొక్క సమగ్రతను వ్యతిరేకించడంబీదేశం యొక్క ఐక్యత, సార్వభౌమత్వం మరియు సమగ్రతను ప్రభావితం చేసే ఏదైనాబీఏదైనా వ్యక్తి పేరుతో ఏదైనా విమర్శలుబీ లాంటివి ప్రచురించరాదన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పి ఆర్ ఓ మస్తాన్, డివిజనల్ పిఆర్ఓ సునీల్ సాగర్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సిబ్బంది, పాత్రికేయులు, తదితరులు హాజరయ్యారు.

# 2024 మార్చి 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్

కడప, ఫిబ్రవరి 5 (తరణం ప్రతినిధి ) జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2024 మార్చి 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారని కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు.మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622 ఈమెయిల్ అడ్రస్:

# ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత



బ్రహ్మంగారి మఠం, మార్చి 05(తరణం విలేఖరి) : ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పలుగురాళ్ల పల్లె ఉప సర్పంచ్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పలుగురాళ్ల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గిరెడ్డి తోపాటు సర్పంచ్ భర్త జయన్న, ఎంఈఓ 2 వెంకటేశ్వర్లు, పాపిరెడ్డిపల్లె స్కూల్ హెడ్మాస్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసిరెడ్డి దుగ్గిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. విద్యార్థుల చదువే తల్లిదండ్రులకు ఆస్తి అని పేర్కొన్నారు. త్వరలో జరుగు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న మొదటి విద్యార్థికి పదివేల రూపాయలను నగదును అందజేయనున్నట్లు బసిరెడ్డి దుగ్గిరెడ్డి తెలిపారు. రెండో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 3 వేల రూపాయలను అందించనున్నట్లు సర్పంచ్ కుమారుడు ప్రవీణ్ (హెచ్ఎం) తెలిపారు.

# బాటనీ అండ్ మైక్రోబయాలజి బోధనాంశాలపై నిర్వహణ

### -కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో



కడప చిన్న చౌక్ మార్చి 05 (తరణం విలేకరి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ కమీషనరేట్ వారిచే కడప, అన్నమయ్య, నంద్యాల జిల్లాల లోని ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకులకు బాటనీ సబ్జెక్టు లోని బోధనా అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు డా.జి.రవీంద్రనాథ్ అన్నారు కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయంప్రతిపత్తి)లో ఫిబ్రవరి 29 నుండి మార్చి 3 వరకు అయిదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . . ఈ సమావేశానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, మరియు దేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు విషయ నిపుణులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి విషయ సంచాలకులుగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ లెక్చరర్ డా. పి. వి. కృష్ణా రెడ్డి, కోటిరెడ్డి మహిళా కళాశాల బాటనీ లెక్చరర్ ప్రియదర్శిని వ్యవహరించారు. ప్రారంభ సమావేశంలో కళాశాల విద్యాశాఖ కమీషనర్ డా.పోలా భాస్కర్ హాజరయి ప్రసంగించారు .. మెంటార్లు సారధి , మంజుల , విశ్వనాథ నాయక్ టెక్నికల్ సహాయకులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ ఆర్ సి కోఆర్డినేటర్ డా.సుందరేశ్వర రావు నిర్వహించారు.

# రాయచోటి ముస్లింలతో మండిపల్లి ఆత్మీయ సమావేశం

### -అధికారం లోకి రాగానే సొంత నిధులతో నైనా గర్భిణీ స్త్రీ లకు ప్రసూతి హాస్పిటల్ నిర్మిస్తా

అన్నమయ్య మార్చి 5 (తరణం బ్యూరో) రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా బలాన్ని పెంపొందించే విధంగా రాయచోటి పట్టణంలో మునిసిపల్ వార్డులలో విస్తృత పర్యటనలు చేపడుతున్నారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు వివిధ రకాల వాణిజ్య సముదాయాల యాజమానులను ఆత్మీయంగా కలిసి తమ మద్దతును అభ్యర్తిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల లోముస్లిం మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం లకు ముస్లిం యువత ఘన స్వాగతం పలికారు. సమావేశంలో మండిపల్లి మాట్లాడుతూ ముస్లిం మహిళలందరూ సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయని, ఎటువంటి షరతులు లేకుండా పేద ముస్లిం మహిళల వివాహానికి దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. మరీ ముఖ్యంగా కొత్తపల్లి ప్రాంతంలో నిరుపేద ముస్లిం కుటుంబాలు ఉన్నాయని, గర్భిణీ మహిళలకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచిత మెటర్నటీ ఆసుపత్రిని నిర్మించి ముస్లింల మైనారిటీ అక్కా, చెల్లెమ్మలకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావడం అనివార్యమని తెలిపారు. ఎంపీ అభ్యర్థి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆరాచక ప్రభుత్వంలో పోవాలంటే సైకిల్ గుర్తు కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలన్నారు.గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు రాయచోటిలో గత నాలుగు దఫాలుగా శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి పొరపాటు చేశామని గుర్తు చేశారు.అబద్దాలతో రాయిచోటి ప్రజలను మోసం చేసిన ఘనత ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలందరూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఖచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని, తమ పూర్తి మద్దతు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి ఉంటుందని, ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ( కాలా ),సీనియర్ నాయకులు సలావుద్దీన్, ఖాదర్ హుస్సేన్ ముస్లిం మైనారిటీ నాయకులు పలువురు న్యాయవాదులు యూసుఫ్, అబ్బు, అబూబకర్ సిద్దిఖ్, షాహుల్, కరామత్, యం.హెచ్.పి.యస్. సగీర్, ఆసిఫ్, పలువురు ముస్లిం మైనార్టీ యువకులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

06.03_Thur-Tharanam 1-8.qxd 3/5/2024 7:42 PM Page 7



# పేదల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం జగన్...

## నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి మార్చి07 తరణం ప్రతినిధి    పేదల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేర్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో 25 వేల గృహాలున్నాయని, జగన్ ప్రభుత్వంలో పట్టణ పేదల కోసం నారాయణరెడ్డి గారిపల్లె జగనన్న కాలనీలో 6500 పక్కా గృహాలు మంజూరు కావడంతో ఇక్కడ మరో పట్టణము రూపుదిద్దుకుంటోందన్నారు.నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ లో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, రహదారుల నిర్మాణం తదితర మౌలిక వసతులను కల్పించి ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దుతామన్నారు.మహిళలను అన్ని రంగాలలో జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.అమ్మఒడి, డ్వాక్రా రుణాల మాఫీ,చేదోడు,చేయూత తదితర ఎన్నో పథకాలను మహిళలకందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.గతంలో పట్టణ అభివృద్ధి ఎలా ఉంది..ఇప్పుడెలా ఉందో ఆలోచించండి. గతంలో రాయచోటి పట్టణ అభివృద్ధి ఎలా ఉంది..ఇప్పుడెలా ఉందో ప్రజలందరూ ఆలోచించాలన్నారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రి,ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం, డైట్ మున్సిపల్ పార్క్,నగరవనం, శిల్పారామం, స్టేడియం, జిల్లా కేంద్రం ఏర్పాటుతో కలెక్టర్, ఎస్ పి కార్యాలయాలతో పాటు 95 జిల్లా ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయన్నారు.3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఒకే ప్రాంగణంలో విద్యా సౌకర్యాలు అందేలా ఏర్పాటు, నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,4 అర్బన్ హెల్త్ సెంటర్లు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పుడు ఓట్లు అడిగే వాళ్ళు కరోనా సమయంలో ఎక్కడికి పోయారో?కరోనా కష్ట కాలాలలో తాము ప్రజలకు తోడుగా నిలిచామన్నారు.కోవిడ్ ఆసుపత్రులలోకి వెళ్లి రోగులకు మనో ధైర్యాన్ని కల్పించామన్నారు.ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు కానీ, ఆక్సిజన్ సిలెండర్ల సరఫరా ను చేయించడం జరిగిందన్నారు.ఆనందయ్య మందును ఇంటింటా పంపిణీ చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలు ఉన్నప్పుడు కాదు ఎన్నికలు లేనప్పుడు కూడా తాము ప్రజల కష్ట సుఖాలలో తోడుగా నిలుస్తామన్నారు.ఇప్పుడు ఓట్లు అడిగే వాళ్ళు కరోనా సమయంలో ఎక్కడికి పోయారని ఆయన ప్రశ్నించారు.ఇళ్ల పట్టాల లబ్దిదారులకు సర్వహక్కులు కల్పన.జగనన్న కాలనీలలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు, ఆ స్థలాలుపై సర్వహక్కులును ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ఉచితంగా పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై మహిళలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ కూడా చేసి హక్కు పత్రాలును అందించడం జరుగుతొందన్నారు.నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీలో 6050 రిజిస్ట్రేషన్లకు గాను నేటికి 5395 రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని,ఇక 655 మాత్రమే రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని సూచించారు.నియోజక వర్గాన్ని శాంతియుతంగా ఉంచడమే లక్ష్యం..ఒకప్పుడు రాయచోటి అంటే గలాటాలు,రౌడీయిజం, గూండాయిజం లు రాజ్యమేలాయని,ఆ పరిస్థితుల నుంచి ప్రశాంతంగా తీర్చి దిద్దామన్నారు.నియోజక వర్గాన్ని శాంతియుతంగా ఉంచడమే లక్ష్యమన్నారు. మంచి పనులతో,అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తానన్నారు.గొడవలు, అరాచకాలు జరగనివ్వనని మరోమారు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ అర్హతే ఆధారంగా ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేసి నేడు వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుండడం ఒక చరిత్ర అని అన్నారు.లిపండుగలా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ..లిహర్షం వ్యక్తం చేసి జగన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు.    మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మదన పల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, బేపారి మహమ్మద్ ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,కొలిమి చాన్ బాష,ఆసీఫ్ అలీ ఖాన్, షబ్బీర్, అల్తాఫ్,ఫయాజ్ అహమ్మద్, రియాజ్,రౌనక్, సుగవాసి ఈశ్వర ప్రసాద్,జానం రవీంద్ర యాదవ్,గౌస్ ఖాన్, అన్నా సలీం,బిసి సెల్ విజయ భాస్కర్, పల్లా రమేష్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,కో ఆప్షన్ సభ్యులు అయ్య వారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ,జి ఎం డి ఇర్షాద్,నేలపాటి వెంకటేష్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, మూసా తది తరులు పాల్గొన్నారు

# పుస్తక లోకం ... విజ్ఞాన విహారం

## సినీ కథ,పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ



(అనకాపల్లి.మార్చి05,తరణం ప్రతినిధి)దారితప్పిన యువతను పుస్తకాలతో మార్పు తీసుకురావచ్చని ప్రముఖ తెలుగు సినిమా కథ, పాటల రచయిత,సాహితీవేత్త సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు.స్థానిక గవరపాలెం నిదానందొడ్డి లో గల శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసా,పాస్పోర్టు లేకుండా గ్రంథాలయాలు, పుస్తకాలతో విశ్వ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గతంలోకి,భవిష్యత్‌లోకి తీసుకెళ్లేది పుస్తకమేనన్నారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవ,ఆత్మీయ సంబంధాలు పెంపుదలకు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. సమాజంలో మార్పులపై ప్రజలను సామాజిక గీతాలతో చైతన్యపర్చాల్సిన బాధ్యత రచయితలకు,సాహిత్యానికి ఉ ందన్నారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు శ్రీ గౌరీ గ్రంథాలయం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు.దరికి చేరిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు,ప్రపంచంలో 40 శాతంకు పైగా ఆరేళ్ల లోపు పిల్లలు అశ్లీల దృశ్యాలు చూస్తున్నారని అందుకు వైజ్ఞానిక సాధనాలే కారణమన్నారు.మొబైల్, అంతర్జాలం వినియోగంపట్ల తల్లిదండ్రులు పిల్లలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సుద్దాల అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు.కొన్ని సందర్భాల్లో మొబైల్ విజ్ఞాన దీపం అని,అయితే ప్రస్తుతం శాపంగా మారిందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ,సీనియర్ జర్నలిస్ట్ పి.వి.సీతారామ్, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బి.ముత్యాలనాయుడు, గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, కె.జగ్గారావు,సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.),బొడ్డేడ జగ్గఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు..

## దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన బంధువులు..



(అనకాపల్లి.మార్చి05,తరణం ప్రతినిధి)అనకాపల్లి జిల్లా మునగపాక మండలం మునగపాకలో కీచక టీచర్ కు దేహశుద్ధి చేశారు,బాలికను లైంగికంగా వేధించినట్లు ఉపాధ్యాయుడిపై ఆరోపణలు ఉన్నాయి.విషయం బయటకు రావడంతో తల్లిదండ్రులంతా కలిసి దేహశుద్ధి చేశారు.గత కొంతకాలంగా మునగపాక ఎస్సీ కాలనీలోగల మండల పరిషత్ పాఠశాల-2లో టీచర్ గా పనిచేస్తున్న శివకోటి దుర్గాప్రసాద్ ఈ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు.ఆ విద్యార్థిని ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు,బంధువులు మంగళవారం పాఠశాలకు వెళ్లి టీచర్ శివకోటి దుర్గాప్రసాద్ కు దేహశుద్ధి చేసి అనంతరం మునగపాక పోలీసుస్టేషన్కు అప్పగించారు.ఈ విషయమై ఎస్ఐ ప్రసాదరావును వివరణ కోరగా ఈ విషయమై ఇంకా దర్యాప్తు చేస్తున్నామని,ఇంకా తమకు దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సీ ప్రసాదరావు తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అస్తులు పంచలేదని వృద్ధ దంపతులపై కన్నకొడుకు దాడిపై మహిళా కమిషన్ సీరియస్.

## అన్నమయ్య జిల్లా ఘటన పై తీవ్రంగా స్పందించిన గజ్జల లక్ష్మి. కఠిన చర్యలు కోరుతూ జిల్లా ఎస్పీతో మాట్లాడిన గజ్జల లక్ష్మి.



మదనపల్లె మార్చి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆస్తుల పంపకం వృద్ధ తల్లిదండ్రులకు శాపంగా మారింది. కన్నకొడుకే కాలయముడిలా మారాడు. నవమాసాలు మోసీ, కనీ పెంచిన తల్లిదండ్రు లపైనే అత్యంత కర్కశంగా ప్రవర్తించాడు. వృద్ధ దంపతుల్ని అసభ్యకరంగా తిడుతూ ఇష్టానుసారంగా పిడిగుద్దు లు గుద్దుతూ, కాళ్లతో తన్నిన ఓ కొడుకు ఉన్మాదంపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం తో మహిళా కమిషన్ దృష్టికొచ్చింది. తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. అనంతరం మదనపల్లె టౌన్ సీఐ యువరాజ్‌తోనూ మాట్లాడి వృద్ధ తల్లిదండ్రుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేసిన ఘటనపై సీరియస్‌గా స్పందించాలన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా క్రూరంగా దాడిచేసిన వైనంపై వీడియో వైరల్ కావడాన్ని చర్చించారు. దీనిపై సీఐ యువరాజ్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణం అయోధ్య నగర్ ఏరియాలో ఆస్తి పంపకాల నేపథ్యంలో తనకు సరైన న్యాయం చేయలేదని లక్ష్మమ్మ, వెంకటరమణారెడ్డి దంపతులపై వారి చిన్న కొడుకు శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడినట్లు శనివారం బాధితులు ఫిర్యాదిచ్చారని చెప్పారు. వెంటనే ఆ ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని బాధిత తల్లిదండ్రులను ప్రభుత్వ ఆస్పత్రికి కూడా తరలించి చికిత్స చేయిస్తున్నామని మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మికి ఆయన వివరించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి అతనికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. అదేవిధంగా స్థానిక ఆర్డీవోతో కూడా ఆమె మాట్లాడి సీనియర్ సిటిజన్ యాక్టు కింద వృద్ధ తల్లిదండ్రుల రక్షణ, భద్రతతో పాటు వారి పోషణకు సంబంధించిన ఏర్పాట్లుపై మానవీయ కోణంలో తక్షణ స్పందన అవసరమని గజ్జల లక్ష్మీ చెప్పారు. ఆస్తుల పేరిట కన్నతల్లిదండ్రులను వేధించే కర్కశ కొడుకులకు తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను గజ్జల లక్ష్మి కోరారు.

# శభాష్.. శ్రీనివాసులు, ఓబులయ్య, శివ నాగిరెడ్డి, సుబ్బయ్య, రమణయ్య, వెంకట్

## - అత్యుత్తమ పనితీరు కనబరచిన సిబ్బందికి "వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు" అందచేసిన జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్



బ్రహ్మంగారిమఠం, మార్చి 05(తరణం విలేఖరి) : పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు సివిల్, ఇద్దరు ఎస్.ఈ.బి, ఒక ఏ.ఆర్. సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని శ్రమించి ఎంతో చాకచక్యంగా అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సి.శ్రీనివాసులు (పి.సి. 1186), ఈ.ఓబులయ్య (పి.సి. 2769) లను జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగుమంచిపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో నలుగురు వ్యక్తులు ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 35 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ బి.వి. శివనాగి రెడ్డి( పి.సి. 2294 ) ని జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న యాంటి - రయట్ డ్రిల్ ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏ.ఆర్. కానిస్టేబుల్ జి.వి. సుబ్బయ్య (ఏ.ఆర్.పి.సి. 3207) ను జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల గోవా రాష్ట్రానికి చెందిన మద్యాన్ని కారులో, స్కూటీలో అక్రమంగా తరలిస్తున్న 120 ఫుల్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కె.రమణయ్య, టి.వెంకట రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో లో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్.పి. ఆకాంక్షించారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచండి

## ఆర్డీవోకు బత్యాల వినతి



రాజంపేట.మార్చి.5 (తరణం ప్రతినిధి)వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచి ప్రశాంత ఎన్నికలకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆర్డీవో మోహన్ రావుకు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్డీవో కార్యాలయంలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను మార్చాలని అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆర్డీవో కార్యాలయంలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను మార్పు చేయకుండా అక్కడే పోలింగ్ కేంద్రాలను ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందించిన ఆర్డీవో మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలు మార్పులు చెరుపులకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం గడువు ముగిసిందని ఎటువంటి పరిస్థితుల్లో కూడా పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేర్పులు ఉండవని తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన నాయకులు ఓటర్ల జాబితా పై పోలింగ్ కేంద్రాలపై ఉన్నటువంటి సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకొచ్చి చర్చించారు.

# ఎన్నికల ఏర్పాట్లకు పలు భవనాలను పరిశీలన

## కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరుమార్చి 5 (తరణం బ్యూరో )త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ ఎం .హరి నారాయణన్ తెలిపారు. మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల కమిషనింగ్, పోలీసు బందోబస్తు, సిబ్బంది శిక్షణ, వసతి సౌకర్యాలు, పార్కింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల కోసం వెంకటాచలంలోని క్యాబా ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. తొలుత వెంకటాచలం మండలపరిషత్ కార్యాలయంలో సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన గదిని పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులు వేచి ఉండేందుకు అనువుగా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వెంకటాచలం తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు దరఖాస్తులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. ఈ వి ఎం ల భద్రత, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, సిబ్బంది శిక్షణ, నామినేషన్ల స్వీకరణకు ఆర్వో కార్యాలయం ఏర్పాటు, సిబ్బంది వసతి సౌకర్యాలు మొదలైన ఏర్పాట్లను పరిశీలించినట్లు ఆయన చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని



చర్యలను చేపడుతున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ఠ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు మొదలైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటిస్తూ పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, ఎంపీడీవో ముజుబున్నిసా, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కృషి, పట్టుదల విజయానికి సోపానాలు







బ్రహ్మంగారి మఠం, మార్చి 05(తరణం విలేఖరి) : మండలం లోని రేకులకుంట గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రానున్న పదవ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు “ఆగేపాటి వెంకటరమణయ్య” మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కృషి, పట్టుదల వుంటే ఎంతటి విజయాన్ని అయినా సొంతం చేసుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు “సుబ్బరాయుడు” మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు బాగా చదివి, ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షల నందు మంచి మార్పు సాధించిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అంతేకాకుండా ఖాజీపేట మండలం తవ్వారి పల్లె గ్రామానికి చెందిన “ములపాకు సుబ్బారెడ్డి” గారి ఆర్థిక సహాయంతో 10వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ భద్రపరచుకుని ఫైళ్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాగ్దాదం శివశంకర్, గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఏపీ శ్రీనివాసులు, శశిధర కుమార్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రష్యా విప్లవ పోరాటయోధుడు స్టాలిన్ 71వ వర్ధంతి వేడుకలు

## -పి డి ఎస్ యు.

కడప, చిన్నచౌక్, మార్చి-05-(తరణం విలేఖరి)-రష్యా విప్లవయోధుడు స్టాలిన్ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు.మంగళవారం నాడు కడపనగరంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ కళాశాలలో స్టాలిన్ 71వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టాలిన్ చిన్నతనంలో పాఠశాల విద్యలో ఉత్తమబాలుడుగా పేరుప్రఖ్యాతలు సంపాదించారని ప్రపంచచరిత్రలో స్టాలిన్ పాత్ర చెరగనిముద్రని మానవజాతికి దిశ నిర్దేశంచేసి ప్రభావితంగా మార్గదర్శకత్వం వహించిన నాయకుల్లో స్టాలిన్ ఒక్కడిని మార్క్సిస్ట్ మహోపాధ్యాయనిగా భావించేవారని అతని రచనల నుండి జీవితపోరాటం చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాటినుండి జీవితాంతం లెనిన్ ఆశయ సాధనకోసమై ఆయన బాటలో స్టాలిన్ పయనించాడని అత్యంత సామ్రాజ్యవాద కాంక్షకలిగి ప్రపంచానికి ఒక శత్రువుగామారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమికొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలాచేసిన మహావీరుడు స్టాలిన్ అని అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి వ్యతిరేకంగా పోరాటంచేసి కార్మిక,కర్షక రాజ్యాన్ని స్థాపించాడని




కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర సహాయ కార్యదర్శులు అల్లాబకాష్,మనోజ్,అంజి,శివ,ఈశ్వర్,సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జయహో బీసీ భారీ బహిరంగ కార్యక్రమం

## ..పాల్గొన్న పీలా గోవింద, మళ్ల సురేంద్ర

(అనకాపల్లి.మార్చి05,తరణం ప్రతినిధి)గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరుగుతున్న జయహో బీసీ భారీ బహిరంగ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో అనకాపల్లి నియోజకవర్గంలో ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా పీలా గోవింద్,మళ్ళ సురేంద్ర మాట్లాడుతూనేడు మంగళగిరి జరుగుతున్న జయహో బీసీ సభా చూసి వైసిపి పార్టీకి చెమట ఎక్కుతున్నాయని బీసీ నాయకులు బీసీ నాయకులు బీసీ నాయకులు బీసీ నాయకులు బీసీ నాయకులు వైఎస్సార్సీపీ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న బీసీలందరినీ ఎన్నికల ముందు ఉపయోగించుకొని అధికారం వచ్చాక బీసీ లు అందర్నీ మోసం చేశారని రెడ్డి సామాజ వర్గానికి రాష్ట్రంలో ఎన్నో కీలకమైన బాధ్యతలు అప్పజెప్పి బీసీలకు మాత్రం 54 కుల కార్పోరేషన్లు ఏర్పాటు చేసి నిధులు విధులు లేకుండా మోసం చేశారని రేపు జరగబోయే ఎన్నికల్లో బీసీ లు అందరూ తెలుగుదేశం జనసేన పార్టీలకు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అందుకు సాక్షిగా నేడు మంగళగిరిలో జరుగుతున్న సభకి రాష్ట్ర నలుమూల నుండి



లక్షలాదిమంది బీసీ నాయకులు పాల్గొంటున్నారని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పోలరపు త్రినాథ్,పిట్ల రాజు, కాంద్రేకుల వెంకటేశ్వర,బత్తుల లక్ష్మి,వెంకటలక్ష్మి,పెంటకోట శ్రీనివాసరావు,దొడ్డి రాము, జొన్నాడ సురేష్,మరియు అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మూడవరోజు పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్ఓ రవిబాబు



బ్రహ్మంగారి మఠం, మార్చి 05(తరణం విలేఖరి) మండలంలోని పలు పల్స్ పోలియో సెంటర్లను అడిషనల్ డిఎంహెచ్ఓ రవిబాబు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మల్లెపల్లె సబ్ సెంటర్ పరిధిలోని చెంచయ్యగారి పల్లె, మల్లెపల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తనిఖీ చేశారు. ఈయన వెంట జిల్లా ఫిజియోథెరపిస్టు మనోహర్, బి.మఠం మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్, సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకట సుబ్బయ్య, సిహెచ్ఓ కోకిల, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొన్న అతికారి దినేష్



రాజంపేట.మార్చ్.5 (తరణం ప్రతినిధి)ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరుతూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో పి.మోహన్ రావు ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్లోనూ త్రాగు నీరు, విద్యుత్, టాయిలెట్ వంటి మౌలిక వసతులు కల్పించి, ఓటింగుకు కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు సమన్వయ%శీ% పాటించి ఓటింగ్ కు సహకరించాలని కోరారు. సమావేశం అనంతరం అతికారి దినేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అణచివేతకు గురయ్యారని తెలిపారు. రానున్న ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేనకు మద్దతు పలికి జనసేన, టిడిపి కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, బండ్ల నాగరాజ, ముత్యాల చలపతి, రామా శ్రీనివాసులు, కొట్టే శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పేరుతో రౌడీల రాజ్యం తెచ్చారు: గంటా హేళన



(విశాఖపట్నం.మార్చి05, తరణం ప్రతినిధి)రాజధాని పేరుతో విశాఖలో రౌడీ రాజ్యం తెచ్చారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామనే సంగతి ఎన్నికలకు ఒక నెల ముందు జగన్ రెడ్డికి గుర్తుకు వచ్చిందని గంటా వ్యాఖ్యానించారు.'మీరు విశాఖ కాపురానికి వచ్చేది లేదు,రేపు మీరు గెలిచేది లేదు'అని గంటా అన్నారు.

# రాష్ట్ర ఆర్థిక మంత్రిని కలిసిన ధర్మాల వ్యాస శర్మ



కడప మార్చి 5 (తరణం విలేకరి)ఉక్కు పోరాట కమిటీ,వైస్సార్సీపీ, ఏఐబీఫ్ రాష్ట్ర కన్వీనర్ ధర్మాల వ్యాసశర్మ,రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ కలిసిముఖ్యమంత్రి కలిసే అవకాశం ఉక్కు పోరాట కమిటీ నాయకులనుకలగచేసి,నాయకులందరినిప్రధాన మంత్రి కలిసే ఏర్పాటు చేసి, త్యాగలతో వచ్చిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని ప్రభుత్వం లో కొనసాగేలా చూడాలని,ప్రస్తుతం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు.ప్రణాళికా బద్దంగా ,ప్రైవేటు పరం చేసే భాగంగా, ప్రొడక్షన్ తగ్గించడంవివిధ డిపార్ట్మెంట్ లు ప్రైవేట్ పరం చెయ్యడం,జీతాలు కూడా ఒకటవ తారీఖు ఇవ్వలేని పరిస్థితి కి తీసుకురావడం ,కార్మిక కుటుంబాలలో ఆందోళన కలిగించే విధంగాఉందని,ఉత్తరాంధ్ర ప్రజల మణిహారం ,ప్రభుత్వ రంగంలో కొన సాగేలా చూసే బాధ్యత వైస్సార్సీపీ ప్రభుత్వం చెయ్యాలని కోరారుమంత్రి ని కలిసిన వారి లో వ్యాసశర్మ తో పాటురాష్ట్ర ఎంప్లాయ్ యూనియన్ నాయకుడు ,రాష్ట్ర అధ్యక్షుడు బి రవిశంకర్ ఉన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.